మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 15 జూలై 2024 పేజీలు 8

## పియు లో తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికలు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలు మరియు ఎంపికలు ఆదివారం నిర్వహించారు. మాస్టర్ పాలమూరు తైకొండు సెక్రటరీ జె బాబులాల్ మాట్లాడుతూ, 14 నియోజకవర్గ క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. కేటగిరి పద్ధతిలో సబ్ జూనియర్స్, జూనియర్స్ ,క్యాడేట్స్, సీనియర్స్, మహిళా పురుష క్రీడాకారులు పాల్గొన్నారు. పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించిన అసోసియేషన్ మినిస్టర్ ఆఫ్ యూత్ యూజర్స్ తో గుర్తింపు పొందిన సంస్థలో పాల్గొన్న క్రీడాకారులకు భవిష్యత్తులో సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడాకారులు గుర్తింపు పొందిన సంస్థలో పాల్గొనాలని తెలిపారు.సబ్ జూనియర్స్- బాయ్స్ విభాగంలో మొదటి బహుమతి రఘురాం, క్యాడేట్ విభాగంలో శౌర్య మొదటి బహుమతి గెలుపొందారు .జూనియర్ విభాగంలో నరసింహ, సీనియర్ విభాగంలో అజయ్ కుమార్ లు గెలుపొందారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ పీడీ డాక్టర్ వై శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వైస్ సెక్రటరీ టీజీ ప్రెసిడెంట్ జె. బాబులాల్ ,అజయ్, ప్రేమ్, గోపి ,రేవంత్ లు పాల్గొన్నారు.

## “మా వాట మాకేనంటూ” గళమెత్తిన బీసీలు

### - తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** బీసీలు తమ అస్థిత్వాన్ని తాము వెతుక్కుంటూ తమ హక్కుల సాధన కోసం తండ్లాడుతున్న సందర్భంలో వారికి అండగా బీసీ విద్యావంతులు, ఆలోచనాపరులు, బీసీ కవులు, రచయితలు బహుజన ఉద్యమ రూపకల్పన చేయవలసిన సందర్భం ఆసన్నమైందని ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ పేర్కొన్నారు. పాలమూరు సాహితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో ఆదివారం జరిగిన “ ధిక్కార “ కవితా సంకలన ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్వీయ రాజకీయ అస్థిత్వమనే భావజాల ఆయుధం అందించినట్లుగానే ఇప్పుడు బడుగుల సాధికారిక ఉద్యమానికి భావజాల వేదికను రూపొందించాల్సిన బాధ్యత బీసీ మేధావులు తీసుకోవాలన్నారు. బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయ పోరాటానికి, ఉత్పత్తి కులాలన్నింటిని ఏకం చేసే పనిలో బీసీ కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులు ఒక్కటిగా నిలిచి కదలాలన్నారు. బీసీలను ఓటు యంత్రాలుగా మార్చి 77 ఏళ్ళుగా పాలనను కొనసాగిస్తున్న పాలకుల నైజాన్ని తెలియజేస్తూ ఊరువాడలను ఏకం చేయాల్సిన పనిని బీసీ ఉద్యమకారులు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అందుకు సిద్ధం కాకపోతే బీసీల నుంచి నిరసనను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. బీసీ కులగణనకు సంబంధించిన పనిని ఇప్పటివరకు ఆచరణరూపం తీసుకోలేదని బీసీలు ఆవేదనతో ఉన్నారన్నారు. బీసీల హక్కుల సాధనకు ఎవరు ఎంతవరకు నిలుస్తారన్న విషయాన్ని బీసీలు గమనిస్తున్నారని జూలూరు తెలిపారు. “ ధిక్కార “ పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖ రచయిత, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్దన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం అహర్నిశలు కృషిసల్పిన గొప్ప మేధావన్నారు. జ్ఞాన సముపార్జన ద్వారానే రాజ్యాధికారం లభిస్తుందన్న పూలే వాక్కులు నేటికీ ఆచరణీయమన్నారు. దేశంలో కులవివక్షను తొలిసారిగా ఎలుగెత్తి చాటడమే కాకుండా దాని నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన లుంబిని పాఠశాల డైరెక్టర్ కె. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఆధునిక సామాజిక భారత నిర్మాత మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి అక్షరజ్ఞానాన్ని అందించి బాల్యవివాహాలను నిర్మూలన చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. సావిత్రి బాయి పూలేకు చదువు చెప్పించి ఆమెతోనే పాఠశాలలను నెలకొల్పిన సామాజికవేత్త అని అన్నారు. పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పుస్తక సమీక్ష చేస్తూ “ ధిక్కార “ కవితా సంకలనంలోని 156 కవితలు మహాత్మా జ్యోతిరావు పూలే వ్యక్తిత్వాన్ని, సామాజిక ఉద్యమ స్వరూపాన్ని చక్కగా ఆవిష్కరించాయన్నారు. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కవులున్నారన్నారు. సాంఘీక, సాంస్కృతిక సమానత్వం కోసం పోరాడిన మహానీయుడని కవులు పూలేను అభివర్ణించారన్నారు. ఒక్కొక్క కవిత ఒక్కో రీతిలో ఆలోచింపజేస్తుందన్నారు. పుస్తక సంపాదకులు వనపట్ల సుబ్బయ్య, కవులు నాగవరం బాలరాం, వహీద్ ఖాన్, కందికొండ మోహన్, బోల యాదయ్య, కొపోల్లు యాదయ్య, ఖాజామైనోద్దీన్, గన్నోజు శ్రీనివాసాచారి, వితలాపురం పుష్పలత, కర్నాటి రఘురాములుగౌడ్, అంబటి భానుప్రకాష్ కవితాగానం చేశారు.

## పెద్దమందడి సర్వేయర్ ఎక్కడ?

### - నెలల పాటు కార్యాలయానికి రాని సర్వేయర్
### - ప్రతి రోజు తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్న రైతులు






**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయంలో డీఆర్డీపే సర్వేయర్గా విధులు నిర్వహిస్తున్న ఇలియాత్ గత కొన్ని నెలలుగా తహసీల్దార్ కార్యాలయానికి రావడం లేదు. దీంతో భూమి వివాదాలు ఉండి దాయాదుల మధ్య భూమి కొలతలలో తేడా ఉన్న రైతులు తమ భూమి వివాదాలను పరిష్కరించుకునేందుకు భూ సర్వే కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రైతుల కష్టాలు మాత్రం తీరడం లేదు. రైతులతో నేరుగా మాట్లాడుకొని వెళ్లి మామూళ్లు ఇచ్చిన వారి భూములను మాత్రమే సర్వే చేస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. గత కొన్ని నెలలుగా తమ భూమి సర్వే కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎప్పుడు కార్యాలయానికి వెళ్లినా సర్వేయర్ కుర్చీ ఖాళీగానే దర్శనమిస్తుంది. పైరవీ కారులతో నేరుగా మామూళ్లు మాట్లాడుకుంటూ సర్వేలు చేస్తున్నాడని తెలుస్తుంది.

## పిలిస్తే పలికే నాయకుడు మల్లురవి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య
### రాజాపూర్‌లో ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి పిలిస్తే పలికే నాయకుడనీ రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య పేర్కొన్నారు. ఎంపీ మల్లురవి జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని బుగ్గయ్య ఆధ్వర్యంలో రాజాపూర్ ముఖ్య కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య మాట్లాడుతూ నిరంతరం సమాజ సేవకై పరితపించే నేత మల్లురవి అని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్రంలో తనవంతు సహకారం అందించారని గుర్తు చేశారు. మల్లు రవి ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి దశాబ్ద కాలంగా సేవలందిస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలో నిఖార్సైన నాయకుడిగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. వేడుకల్లో రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కల్వకుర్తిలో ప్లాటు కొన్నామంటే అంతే...?

- ఒక్కొక్కటిగా బయటపడుతున్న అక్రమ వెంచర్లు...!
- అనుమతులు లేని వెంచర్లకు అధికారులే అండ...!
- రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు పడుతున్న ప్రజలు...
- అక్రమ వెంచర్లకు పురుడు పోస్తున్న అధికారులు....
- మామూళ్ల మత్తులో తూగుతున్నారనే విమర్శలు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాదుకు అతి దగ్గరగా ఉన్న కల్వకుర్తి ప్రాంతం రియల్ ఎస్టేట్ రంగానికి అనువైన ప్రాంతంగా చెప్పవచ్చు. గత ప్రభుత్వ హయాంలో అధికారుల అండదండలతో అక్రమాలకు పాల్పడే కొందరు రియల్ వ్యాపారులు అక్రమ వెంచర్లను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకున్నారు, అదే కాకుండా ఒకే వెంచర్ కు రెండు లేదా మూడు లే అవుట్లను సృష్టించి ఒకే ప్లాటును ఒక్కరికి లేదా ముగ్గురికి విక్రయిస్తూ ప్రజలను మోసం చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి, ఆ ప్లాట్ల బాగోతం ఒక్కొక్కటి బయటపడుతుండడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తుతున్నారు, కల్వకుర్తిలో ప్లాట్ కొన్నామంటే అంతే అన్న చందంగా కల్వకుర్తి వెంచర్ల పరిస్థితి తయారైంది, అనుమతులు లేని వెంచర్లకు అధికారులే అండగా ఉండి పురుడు పోశారనే ఆరోపణలు ఉన్నాయి, అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే, అక్రమ, అనుమతులు లేని వెంచర్లను ఏర్పాటు చేసిన రియల్ వ్యాపారులు, అధికార పార్టీ ఓ నేత చుట్టూ తిరుగుతున్నారనే చర్చ కల్వకుర్తిలో జోరుగా సాగుతుంది, ఆ అక్రమ వెంచర్ల బాగోతం బట్టబయలు కాకుండా కాపాడుతున్నారని సమాచారం, అదేవిధంగా సంబంధిత అధికారును కలిసి నట్టు తెలిసింది, అక్రమ వెంచర్ల విషయం అధికారులకు తెలిసిన, తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ వాళ్లు ఇచ్చే మామూళ్ల మత్తులో తూగుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కల్వకుర్తి లోని అక్రమ వెంచర్ల చిట్ట విప్పి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మిగతా 2లో

## జానపద కళాకారుల సంఘం


### జిల్లా ఉపాధ్యక్షులుగా కోడిదల శ్రవణ్ కుమార్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** తెలంగాణ జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా గుడ్ల నర్వ గ్రామానికి చెందిన కొణిదల శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రవణ్ కుమార్ ను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకొనబడిన శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జానపద కళాకారులకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సరైన గుర్తింపును ఇస్తుందని కళాకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి లింగస్వామి గౌరవాధ్యక్షులు రాంచందర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.

## భీ భీ ఫాతిమాను దర్శించుకోవడానికి పోటెత్తిన భక్త జనం

### పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్ఐ శ్రీకాంత్



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన కోయిలకొండలో బిబి ఫాతిమానుదర్శించుకోవడానికి వచ్చిన భక్తులు భక్తుజనంతో ఖీ ల్ల గట్టు మొత్తం పోటెత్తింది. హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి భక్తులు వచ్చి గొర్రెపోతులు ,మేకపోతులతో కందూర్లు చేసి భీభి ఫాతిమా పీరుకు నైవేద్యం సమర్పించారు. అదేవిధంగా భక్తులకు కోరిన కోరికలు తీరిన వారు బీబీ ఫాతిమా భీభి ఫాతిమాకు బంగారు ,వెండి వస్తువులను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మోహా ర్రం వేడుకల సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసిన పీర్లను సవారీలతో ఊరేగింపు తీయడం జరుగుతుంది. ఈనెల 17న సాయంత్రం అంగరంగ వైభవంగా మొహర్రం వేడుకలు ముగుస్తాయి. అదేవిధంగా ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, నిర్వాకులు జాఫర్, ఫజల్, రాహుఫ్ ,సోయల్, షఫీ ,జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన తైక్వాండో స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్ లో కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన బాల బాలికలు , పాలెం గ్రామానికి చెందిన బాల బాలికలు 25 మంది పాల్గొన్నారు. తైక్వాండో స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్ లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి 13 గోల్డ్ మెడల్స్ , 10 సిల్వర్ మెడల్స్, 2 బ్రాంచ్ మెడల్స్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయుడు, ఉపాధ్యక్షులు వాకిటి పరుశురాం, జనరల్ సెక్రెటరీ బాబూలాల్, కోచ్‌లు శివ, రవి, వెంకటేష్ పాల్గొన్నారు. విద్యార్థులు మెడల్స్ సాధించడంతో సీనియర్ మాస్టర్లు రమేష్ రెడ్డి, నరేందర్ సాగర్, పెంటన్న యాదవ్ లు హర్షం వ్యక్తం చేశారు.

## గద్వాల ఎమ్మెల్యేని సన్మానించిన, ధరూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ధరూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.ఆర్.విజయ్ కుమార్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,సంజీవ్ స్మాట్, ఏసన్న, రమేష్, రాజు, పరుశ, మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ప్లాటు కొన్నామంటే అంతే...?

(మొదటి పేజీ తరువాయి)



కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ శివారులోని సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346లో 20 ఎకరాల్లో సింగపూర్ పేరిట ఏర్పాటు చేసిన వెంచర్ లో తప్పుడు లేఔట్ లు సృష్టించి బై నెంబర్లతో ప్లాట్లు విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి, ఆ వెంచర్ లో రిజిస్ట్రేషన్ కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, ఆ వెంచర్ పై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా కుర్మిద్ద శివారులోని సర్వేనెంబర్ 33,34,35,36,37 వంద ఎకరాల్లో ఏర్పాటు చేసిన సింగపూర్ వెంచర్ అంతులేని అవినీతి జరిగిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి, జీపి కి ఇవ్వాల్సిన 10 శాతం భూమిని మాయమైందని తెలిసింది, ఇప్పటివరకు సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదే శివారులో గల సర్వేనెంబర్ 25,26,27 లో సింగపూర్ పేరిట ఏర్పాటు చేసిన 30 ఎకరాల వెంచర్ లో అనుమతులు లేకుండా ప్లాట్లుగా చేసి స్కీం ద్వారా ప్లాట్లను విక్రయిస్తున్నారు. అనుమతులు లేని వెంచర్ లో ప్లాట్లు కొన్నామని తెలిసి కొందరు కొనుగోలుదారులు సంబంధిత రియల్ వ్యాపారుల ఆఫీసుల వద్ద గొడవకు దిగినట్టు తెలిసింది, కొనుగోలుదారులకు మాయమాటలు చెప్పి శాంతింప చేశారని సమాచారం, అనుమతులు లేని వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేస్తే కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్లు కాక నష్టం కలిగే అవకాశం ఎంతైనా ఉందని చెప్పవచ్చు, సంబంధిత శాఖ అధికారి డి ఎల్ పి ఓ శ్యాంసుందర్, ఎం పి ఓ దేవేందర్ కు తెలిసినప్పటికీ ఆ వెంచర్ల విషయం తమకేమీ పట్టినట్టుగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి, అధికారులే అక్రమార్కులకు వంత పాడుతుంటే ప్రజలకు ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నిస్తున్నారు, ఈ అక్రమ వెంచర్ల విషయంపై సూర్య ప్రతినిధి డి ఎల్ పి ఓ, ఎంపీ ఓ కు చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు, అక్రమ వెంచర్ల పట్ల అధికారులు దృష్టి సారిస్తే ప్రజలు నష్టపోయే అవకాశం ఉండదని పట్టణ ప్రజలు కోరుతున్నారు, అనుమతులు లేకుండా వెలసిన అక్రమ వెంచర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి చర్యలు చేపట్టాలని ప్రజలు పేర్కొంటున్నారు.

## సాయంత్రం సంధ్య వేళ పరిమళించిన ప్రకృతి అందాలు

### - కమ్ముకున్న మేఘాలు కనువిందు చేస్తున్న .నెమలి.గోవులు.





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** సాయంత్రం సంధ్య వేళ దేవరకద్రలో కమ్ముకున్న మేఘాలు పరిమళించిన ప్రకృతి అందాలు. మండల కేంద్రంలోని ఆదివారం నాడు. ప్రజలకు కనువిందు చేస్తున్నాయి సాయంత్రం సంధ్య వేల ఒక రైతు పొలంలో వర్షాకాలం సందర్భంగా పరిమళించిన ప్రకృతి కమ్ముకున్న మేఘాల మధ్యన పచ్చటి పొలంలో గోవులు తిరుగుతూ కనువిందు చేస్తున్నాయి .అదేవిధంగా మయూరి నెమలి నాట్యం ఆడుతున్నట్లు కనిపిస్తూ. దారిన వెళ్లే ప్రయాణికులకు ప్రజలకు. ఆకర్షనీయంగా కనిపిస్తున్నది. రైతు తమ పొలంలో ప్రకృతి అందాలను చూస్తూ. శ్రీకృష్ణుడు పిలిస్తే ఏ విధంగా గోవులు వస్తాయో అలా ఒకే వరుసలో ఉన్నాయని చూస్తూ. మురిసిపోతున్నాడు యొక్క దృశ్యాలని మన సూర్య కెమెరాలో క్లిక్ క్లిక్ .మంటూ బంధించడం జరిగింది.

## వారాంతపు సంత ఆగమాగం...



**కోస్గి మేజర్ న్యూస్ :** వారాంతపు సంత జరిగే రోజు వచ్చిందంటే పట్టణంలో ట్రాఫిక్ సమస్య అస్తవ్యస్తంగా మారుతుంది. కోస్గి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం కొనసాగ వారాంతపు సంతలో చిరు వ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా చిన్నపాటి దుకాణాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారం కొనసాగిస్తుంటారు. పట్టణంలోని రామాలయం చౌరస్తా నుండి శివాజీ చౌరస్తా వరకు సుమారు అర కిలోమీటర్ మేరా రోడ్డుపైనే కూరగాయలు, అరటిపండ్ల బండ్లు ఇతరత్రా వ్యాపారాలు కొనసాగుతుంటాయి. ఈ క్రమంలో పట్టణం నడిబొడునగల శివాజీ చౌరస్తా నుండి ప్రధాన నగరాలకు వెళ్లే రహదారులు ఉండటంవల్ల వాహనదారులు, పాదాచారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.మహబూబ్ నగర్ తాండూరు ప్రధాన రహదారి పై సైతం చిరు వ్యాపారులు దుకాణాలు పెట్టడం వలన భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.కొడంగల్ నియోజకవర్గంలోనే అతి పెద్ద సంతగా ఉన్న కోస్గిలో సంత ఏర్పాటుకు అనుకలమైన స్థలం లేకపోవడంతో రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ ఆసుపత్రి ఉండటం వలన సంత రోజు అంబులెన్స్ లు ఆస్పత్రికి రావడానికి సమస్యగా మారింది.ప్రతి సంవత్సరం లక్షల్లో తైబజార్ వేలం లో ఆదాయం ఉన్న మున్సిపాలిటీ సరైన సౌకర్యాలు కల్పించకపోవడంలో వైఫల్యం చెందింది.ఆదివారం సంతకు మండల పరిధిలోని గ్రామాల తో పాటు నియోజకవర్గం నుండి ప్రజలు వస్తుంటారు. సంతలో సౌకర్యాలు కల్పించాలని వ్యాపారులు,ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## దేవరకద్రలో 23న బోనాలు - నేడు గ్రామంలో కట్టమీది మైసమ్మ ఊరేగింపు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్రలో ఈనెల 23వ తేదీ నాడు బోనాల పండుగ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు గ్రామ పెద్దలు తెలిపారు .ఈ సందర్భంగా ఈరోజు ఆదివారం నాడు బోనాల పండుగ కార్యక్రమంలో భాగంగా. కట్టమైసమ్మను. గ్రామంలో ఊరేగుతూ. చేయడం జరిగింది అని పెద్ద బోనంకొండను తల పైన పెట్టుకుని మంగళ వాయిద్యాలు మధ్య సాంప్రదాయ బద్ధంగా గ్రామాల్లోని ఊరేగుతూ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని గ్రామస్తులు గ్రామ పెద్దలు భక్తులు తెలియజేశారు. బోనాల పండుగ వేడుకలు కూడా ఈసారి ప్రశాంతంగా జరగాలని పిల్ల పాపలతో చల్లగా దీవించాలంటూ అమ్మవారిని వేడుకుంటూ గ్రామంలోని ఊరేగింపుగా కట్టమైసమ్మ వేడుకలు జరుపుకున్నారు.

## ప్రజా భవన్ బోనాల పండుగలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బోనాల పండుగను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర శాసన సభ్యులతో పాటు తాను పాల్గొనడం తనకెంతో తృప్తినిచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు, శాసన సభ్యులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## లింగ బలిజ సంఘం మహిళా కమిటీ ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవం



**పాలమూరు మేజర్ న్యూస్ :** వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో గోరింటాకు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కమిటీ అధ్యక్షురాలు అవిటి నాగశ్రీ మాట్లాడారు. మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం చర్మం రోగాలు రాకుండా నివారిస్తుందని,ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందన్నారు.నెల రోజులు తమ పండగ అని,ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఇంట్లో శుభాలు కలుగుతాయని, ప్రతి మహిళ విధిగా గోరింటాకు పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీదేవి, సుజాత, రేణుక, నీలమ్మ, అరుణ, వైశాలి, కరుణ, చంద్రకళ, గిరిజ పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వండో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా తైక్వండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల (శనివారం, ఆదివారం) ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ పోటీలను ఘనంగా ముగిశాయి. ఈ ఛాంపియన్ షిప్ లో నాలుగు విభాగాలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 104 మంది క్రీడాకారులు ప్రథమ, ద్వితీయ స్థానాలలో బంగారు, సిల్వర్ పథకాలు పొందారు. పథకాలు సాధించిన విజేతలకు తెలంగాణ రాష్ట్ర తైక్వండో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ కె శ్రీహరి చేతుల మీదుగా బంగారు, సిల్వర్ పతకాలు అందజేశారు. ఈ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ లో విజేతలైనవారు ఈ నెల 19, 20, 21వ తేదీలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగే ఇంటర్ స్టేట్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని మాస్టర్ శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, సీనియర్ కోచ్ లు శ్రీనివాస్ శెట్టి, రంగస్వామి, మారుతి, అంజి, రామేశ్వరి, శ్రీను, ఆంజనేయులు, మల్లికార్జున్, రవి, రామాంజనేయులు, లింగేశ్వర్, తోపాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.మల్లు రవి ఎంపీ జన్మదిన వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు ధరూర్ మండల కేంద్రంలోని శక్తి కాంప్లెక్స్ కార్యాలయం నందు గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బర్తడే కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఆర్. శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నోకోబడిన మేధావి రాజకీయ చాణిక్యుడు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో రాజకీయ ప్రస్థానంలో మీ ప్రయాణం ఎందరికి ఆదర్శం కావాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సీసల వెంకటరెడ్డి కాపులకుంట సుధాకర్ రెడ్డి డి.ఆర్. శ్రీ హర్ష జాంపల్లి సుధాకర్ రెడ్డి విజయ మోహన్ రెడ్డి వెంకటేష్ నాయుడు సంకట నాగరాజు వాహిద్ డ్రైవర్ వెంకట రాములు సత్తన్న లాజర్ మమ్మద్ కాజా డి శ్రీనివాస్ సత్యం మార్లబీడు కాంగ్రెస్ నాయకులు రమణయ్య భీంపురం కాంగ్రెస్ నాయకులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 19వ వార్డుకు చెందిన తయారబీ ఆదివారం మృతి చెందింది. స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా , వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, తిరుపతి నాయక్, ప్రవీణ్ సాగర్‌లు తయారబీ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

# పంచలోహ విగ్రహం చోరి చేసిన వ్యక్తి అరెస్టు

**- పంచలోహ విగ్రహం స్వాధీనం - ఎస్సై బి నరేష్**





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి పంచలోహ విగ్రహం చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాలు ప్రకారం ఈనెల 12 న రాత్రి మండల పరిధిలోని చిన్న ముద్దనూరు గ్రామంలోని రామాలయంలో పార్వతి దేవి పంచలోహ విగ్రహం చోరీకి గురైనట్లు దేవాలయ కార్యదర్శి వేమిరెడ్డి సుందర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వెంటనే ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా శనివారం రాత్రి తెలకపల్లి కి చెందిన మాయని శ్రీను కల్లు దుకాణం దగ్గర అనుమానస్పదంగా తిరుగుతుండడంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా పార్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని తానే చిన్న ముద్దునూరు గ్రామంలోని రామాలయం దేవాలయంలోకి ప్రవేశించి దేవాలయంలోని బీరువాలో ఉన్న పార్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని దొంగిలించి తీసుకుని వచ్చి తన ఇంట్లో దాచి పెట్టినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్ఐ ఆదివారం తెలిపారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని తస్కరించిన విగ్రహాన్ని కైవసం చేసుకుని నిందితుడు మాయని శ్రీనును కోర్టు ముందు హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశంపై రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై బి. నరేష్ తెలిపారు.

## ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వల్లబ్ నగర్ వృద్ధాశ్రమంలో ఆదివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వృద్ధాశ్రమంలో కేకు కట్ చేసి వృద్ధులకు కేకు తినిపించి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. వనపర్తి నియోజకవర్గం తరపునుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అందరూ నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగవరం ఉమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, షఫీ కైరున్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ లతీఫ్, గట్టు చిరంజీవి, నాగవరం నరేష్, తైలం హరీష్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాల్గుణ అన్నారు. గత మూడు రోజులుగా కల్వకుర్తి పట్టణములో జరుగుతున్న 10వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్ బాల్ టోర్నమెంట్ ఆదివారము ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణలో క్రీడకారులకు కొదవ లేదని ప్రభుత్వం సహకారం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారన్నారు, బాలికలను ప్రోత్సహిస్తున్న తల్లి తండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఇక్కడ బాలికలు చక్కగా ప్రతిభ కనబరిచారని ఇక ముందు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు, అనంతరం జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వేంకటేష్ మాట్లాడుతూ క్రీడలలో బాలికలు పాల్గొనడం ఎంతో సంతోషమని, క్రీడలతో పాటు చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ టోర్నమెంట్ లో మహబూబ్ నగర్ జిల్లా జట్టు ప్రథమ స్థానము పొందగా నిజామాబాద్ జిల్లా జట్టు ద్వితీయ స్థానము పొందింది. తృతీయ స్థానములో ఖమ్మం, నల్గొండ జట్లు నిలిచాయి. గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, నాగర్ కర్నూల్ స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ సభ్యులు ఘజనంద్ కుమార్, నాగేష్, కల్వకుర్తి ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి విజయ భాస్కర్, చందు ముదిరాజ్, నరేష్, భీమేష్, శ్రీను, నరేష్,, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, పడకండి వెంకటేష్, దున్న సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలి.

**- రైతు భరోసా, రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు**



**మేజర్ న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ గ్రామంలో సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని వారు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు సకాలంలో రుణాలు అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం ద్వారా నష్టపోతున్నారు కాబట్టి ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీ అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతు భరోసా పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఎకరాకు 15వేల రూపాయలు తక్షణమే మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ మొదలవడంతో రైతులు పంటలకు పెట్టుబడి లేక అనేక అవస్థలు పడుతున్నారని వారన్నారు. అలాగే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రేషన్ కార్డు లేకపోవడం వల్ల అనేక మంది పేదలు ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. రేషన్ కార్డు విషయంలో గత ప్రభుత్వం అవలంబించిన విధానాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. కాబట్టి తక్షణమే రేషన్ కార్డులు పంపిణీ చేయాలని వారు అన్నారు.అదేవిధంగా అర్హులందరికీ కొత్త పెన్షన్లు కూడాఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కోడేరు మండల కార్యదర్శి నరసింహ, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ, పెద్దకొలపల్లి మండల కార్యదర్శి దశరథం, మండల కమిటీ సభ్యులు బాలపీర్, కిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, మండల నాయకులు అశోక్ సురేందర్, సత్యం శంకర్బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రుల రాక

### మిడ్జిల్ మండలంలో 37 కోట్లతో బీటీ రోడ్డు శంకుస్థాపన

### హాజరుకానున్న మంత్రులు ఎమ్మెల్యే



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రము నుండి చిల్వేర్ రెడ్డి గూడ వరకు 37 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు కావడంతో నేడు శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర మంత్రులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యాటక సాంస్కృతి మరియు ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సోమవారం విచ్చేస్తున్నారని 37 లక్షల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారని అనంతరం కొత్తపల్లి గ్రామంలో సమావేశం నిర్వహిస్తామని నేతలకు స్వాగతం పలకడానికి మిడ్జిల్ మండల కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ శ్రేణులకు మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు మంత్రులు ఎమ్మెల్యేల పర్యటన విజయవంతం చేయాలి.



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్, నవాబ్ పేట్, రాజాపూర్, మిడ్జిల్ మండలాలలో 118 కోట్లతో నూతనంగా వేస్తున్న బీటీ రోడ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పలు శంఖు స్థాపన అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు నియోజకవర్గానికి రానున్నారని బాలానగర్ నుండి గంగాపూర్ రోడ్డు.రంగారెడ్డి గూడ నుండి రాజాపూర్ రోడ్డు.నవాబ్ పేట్ నుండి తిరుమలపూర్ వరకు బీటీ రోడ్డు శంఖు స్థాపన కోసం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వస్తున్నారని కాంగ్రెస్ ముఖ్య నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యుఐ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పై చదువుల నిమిత్తం పేద విద్యార్థినికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వాసవి సేవా సమితి సభ్యుల సహకారంతో శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి హైదరాబాదులోని సీనియర్ సినీ ఆర్టిస్ట్ శ్రీ వాసవి సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులు పసునూరి శ్రీనివాసులు చేతుల మీదుగా ఆదివారం విద్యార్థిని ఉత్తనూరు శిరీష కు పై చదువుల నిమిత్తం రూ. 55 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.... శ్రీ వాసవి సేవా సమితి ద్వారా జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి గత కొన్ని సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇప్పటి వరకు ఎలాంటి సభ్యత్వం లేకుండా సభ్యుల సహకారంతో నా చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించినందుకు వారికి నా అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల ప్రతినిధి బలబద్ర వెంకటరాజా, తెలంగాణ రాష్ట్ర నాయకుడు, సీనియర్ జర్నలిస్టు సాయిరాం, విద్యార్థిని తండ్రి కొత్తలూరు వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని భార్యకు ఆర్థిక సాయం అందజేత



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి 2009 బ్యాచ్ తోటి మిత్రులతో చదువుకున్నా పెద్దమందడి గ్రామానికి చెందిన రాఘవేందర్ గత ఆరు నెలల క్రితం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తమ మిత్రులు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి తమ వంతుగా రూ.60 వేలు అందజేశారు. పిల్లల చదువుల కొరకు ఉపయోగించుకోవాలని మిత్రులు సూచిస్తూ, తమ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా ఇస్తున్నామని తెలిపారు.

# కలగానే కాల్వల మరమత్తు...

- శిథిలమైన ప్రధానకాల్వ
- ఎపుగా పెరిగిన జమ్ము...
- కంపచ్చేట్లతో ముసుకు పోయిన ఆయకట్టు రోడ్డు.
- అన్నదాతల అవస్థలు....
- పట్టించుకోని అధికారులు...





**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** ఉమ్మడి మండల రైతులకు సాగునీటిని అందించేందుకు గాను వీపనగండ్ల సమీపంలో గోపాలదిన్నె రిజర్వాయర్ ను ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. 0.31సమర్థ్యంతో రిజర్వాయర్ ఏర్పాటు చేసి వీపనగండ్ల. చిన్నంబావి మండలాల్లోని నిర్దేశించిన అయకట్టుకు సాగునీటిని అప్పట్లో అందించారు. నిర్దేశించిన ఆయకట్టుకంటే రైతులు పంటసాగు చేయడంతో పాటు రైతులు అనాదికారంగా కల్వలకు విద్యుత్ మోటర్లను ఏర్పాటు చేయడంతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు సక్రమంగా అందడంలేదు. దీనికి తోడు పంటకాల్వల్లో ఎపుగా జమ్ము పెరగడంతో పాటు ప్రధాన కాల్వ పలుచోట్లా దెబ్బతిని కల్వకు గండ్లు పడడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పంట కాల్వలు దెబ్బతిన్న స్వరాష్ట్రంలో కూడా మరమ్మతుకు నోచుకోకపోవడం శోచనీయం. కొందరు రైతులు గోపల్దిన్నే రిజర్వాయర్ ప్రధాన కల్వలో మట్టిని అడ్డం పోయడం వల్ల నీటి ప్రవాహం తగ్గిన సమయంలో మట్టి మూలంగా సాగునీరు ముందుకు పోకపోవడంతో ఆయకట్టు రైతులు ఇబ్బంది పడాలసిన పరిస్థితి దాపూరించ్చిందని రైతులు వాపోతున్నారు. అనధికార పంటసాగు మూలంగా చివరి ఆయకట్టు గ్రామలైన సంపత్రాపల్లి. కొందూరు. చిన్నంబావి.తదితర గ్రామాలకు వరబంది చొప్పున సాగునీటీని అందిచడం గమనార్హం. స్వరాష్ట్రంలోనైనా రిజర్వాయర్ ప్రధాన కల్వకు మరమత్తు చేపట్టి కల్వల్లో పేరుకుపోయిన జమ్ము. మట్టిని తొలగించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. పంటకాల్వల ఆయకట్టు రోడ్ల దుస్థితిపై ద్రుష్టి సారించాలి. రైతులకు పంటలసాగు సమయంలో ఇబ్బందులు కలుగకుండా అప్పట్లో కాల్వల వెంట రోడ్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆయకట్టు రోడ్లు కంపతారా చెట్లతో మూసుకుపోయి రోడ్డు గుంతలమయంగా మారడంతో రైతులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత మండల దుస్థితి పట్ల ద్రుష్టి సారించి పంటకాల్వలు. ఆయకట్టు రోడ్ల మరమత్తు కోసం ప్రత్యేక కృషి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి - టీఎస్ యుటిఎఫ్

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



**పాలమూరు మేజర్ న్యూస్ :** లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని,బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ విడుదల చేయాలని జిల్లా ఉప విద్యాధికారి, ఎంఈఓ,డైట్,బీ ఈ డి లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని టీఎస్ యుటిఎఫ్ ( తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలను ప్రతిష్టాత్మకంగా చేపట్టడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులంతా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం జిల్లా కమిటీ విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్పౌజ్(భార్యాభర్తలు ఉద్యోగులై దగ్గరగా ఉండాలనే నిబంధనను) పాయింట్లను వాడుకొని దుర్వినియోగపరిచిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న 4 డీఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కెజిబివి, యుఆర్ఎస్ లలో గల ఖాళీల్లో సిబ్బందికి బదిలీలు నిర్వహించిన అనంతరమే నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. మానసిక,శారీరక ఒత్తిడికి గురిచేస్తున్న గురుకులాల టైం టేబుల్ సవరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల పరిశుభ్రతకై పారిశుధ్య కార్మికులను నియమించాలని, కేజీబీవీ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యు ఆర్ ఎస్) ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింప చేసి,ఉద్యోగులతో సమానంగా అన్ని సెలవులు వర్తింప చేయాలన్నారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్,సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి,జిల్లా కోశాధికారి వి భాస్కర్, జిల్లా కార్యదర్శులు డి అజయ్, మన్యం కిస్ట్యానాయక్, హేమంత్ కుమార్, ఎస్.వెంకటయ్య, శివరాజ్, వి రాములు, తిరుపతమ్మ, కనకమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఈనెల 17న వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ శ్రీకారం చేయనున్న శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి టౌన్, నేడు న్యూస్ :** వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బండారు శ్రీనివాస్ గౌడ్ ఈనెల 17న ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం ఎంతో రాజకీయ అనుభవం కలిగిన శ్రీనివాస్ గౌడ్ గతంలో వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ గా మూడు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించి వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. అంతేకాక మున్సిపల్ వైస్ చైర్మన్ గా కూడా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ ఆ తర్వాత వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూడా పనిచేశారన్నారు. రెండోసారి వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఈ నెల 17న వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ,వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి, జిల్లాలోని మరికొంతమంది శాసనసభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా ఎంపి మల్లు రవి జన్మదిన వేడుక..కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి జన్మదిన సందర్భంగా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మల్లు రవి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి పార్లమెంటు సభ్యుడు మల్లు రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి ప్రదాత,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడిగా, పార్లమెంటు సభ్యుడిగా మల్లు రవి ప్రత్యేక గుర్తింపు పొందినారని,పార్లమెంటు సభ్యుడిగా నడిగడ్డ ప్రాంత అభివృద్ధి కోసం తనవంతు కృషి ఉండాలని, ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి,అలంపూర్ మాల శ్రీనివాసులు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,నరహరి గౌడ్,ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్,డిటిడిసి నర్సింహులు,నాగరాజు, జమ్మిచేడు సురేష్, తుమ్మల నర్సింహులు, భాస్కర్ యాదవ్, అల్వాల రాజశేఖరరెడ్డి,కొటేష్,నంబర్ నర్సింహులు,రంజిత్ కుమార్,పూడూర్ ఈశ్వర్, కృష్ణమూర్తి,బోయ శ్రీనివాసులు,ఇమ్మనేయిల్,కమ్మరి రాము,రాజ నర్సింహులు (చిరు),దడవాయి నర్సింహులు,ఇసుక పరుశ,కుమ్మరి నారాయణ, జయసింహ,ఏకే వెంకటన్న,తెలుగు మద్దిలేట్టి తదితరులు ఉన్నారు.

## ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని వారి నివాసంలో అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారికి పూలే బొకే అందజేసి శుభకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు బాగుండాలని అదే విధంగా వారి సేవలు ప్రజలకు ఎల్లవేళలా అండదండలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య, బంగ్లా రవి, కోట్ల రాజేష్, నిల్యానాయక్, మైనోదిన్, శివరాములు, జంగన్న, రాజు, రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కొత్వాల్ మాట్లాడుతూ ,ఉమ్మడి జిల్లాలో పిలిస్తే పలికే నాయకుడు మల్లురవిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ సిద్ధాంతల కోసం పనిచేస్తూ పార్టీ బలోపేతం ఎంతో పాటుపడుతున్నారని అన్నారు. సీనియర్ నేతగా గుర్తింపు పొంది ఎంతోమంది యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మల్లు రవి భవిష్యత్తులో మరెన్నో పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, లింగంనాయక్, అజ్మత్అలీ, ఆవేజ్ అహ్మద్, నాగరాజు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## 2003-2004 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-2004 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు,తమకు విద్య బుద్ధులు నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులు జ్ఞాపికలను అందజేశారు,ఆనాటి గురువులు మదర్, జాంగిర్, లక్ష్మణ్, సత్యనారాయణ రెడ్డి, రామలింగం, దేవదాస్, మాధవి లత ,ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ మీ యొక్క తల్లిదండ్రులను అందరూ బాగా చూసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి చెట్లను నాటాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లోయువతకు 30శాతం సీట్లు కేటాయిస్తాం...

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాబోవు కాలంలో యువ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 30శాతం సీట్లు కేటాయించి వారిని భావితరం నాయకులుగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హామీ ఇచ్చారు. పట్టణ మండల బి.ఆర్.ఎస్ యువత, విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ స్వార్థపరులు తమ వ్యక్తిగత ప్రయోజనాలకోసం పార్టీ వీడుతున్నారని వారికి ప్రజలు బుద్ధి చెబుతారని, ఈ సమయములో పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన అన్నారు. సి.ఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరితే సంక్షేమ పథకాలలో కోతతో తిరోగమన పరిపాలన కొనసాగిస్తున్నాడు అని బూతులు ఎవరు మాట్లాడినా బూతులతోనే ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. యువతకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు పది పాసయితే రూ.10వేలు డిగ్రీ చదువుకు రూ.25వేలు, విద్యార్థి భరోసా క్రింద 5లక్షల రూపాయల హామీ ఏమైందని ప్రశ్నించాలని, ప్రభుత్వ వైఫల్యాలు ఎప్పటికపుడు సోషల్ మీడియాలో ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం రైతు బంధు ఇవ్వలేకనే అభిప్రాయ సేకరణతో రైతులను నట్టేట ముంచాలని చూస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే గ్రామాలలో తిరిగే ఎం.ఎల్. ఎలను తులం బంగారం, మహిళకు రూ.2500, కె.సి.ఆర్ కిట్టు, గ్యాస్ సబ్సిడీ, విద్యార్థినులకు స్కూటీలు ఏమైనవి అని నిలదీస్తున్నారని అన్నారు. ప్రతి మండలములో యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనాలు నిరహించి మెరికలాంటి నాయకులను తయారు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్ , మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సిరిగిరి మన్యం, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, చిట్యాల రాము, విద్యార్థి నాయకులు హేమంత్ ముదిరాజ్, కార్తీక్, జోహెబ్ హుస్సేన్, అఖిలేందర్, మంద రాము, యుగంధర్ రెడ్డి, రాము, బెంగాలీ రఘు, పుష్పక్, సురేష్, వడ్డేమాన్ రవి, నందిమల్ల సుబ్బు, సునీల్ వాల్మీకి, యాదగిరి, శివ, నందిమల్ల రాము, మల్లేష్, అచ్యుతాపురం యాదగిరి, అశోక్ , పెద్దగూడెం గోవిందు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి పాటుపడిన ఇందిరాగాంధీ

**- సంవిదాన్ హత్య దివస్ గా గెజిట్ తీసుకురావడం సరికాదు**
**- టీపీసీసీ ఉపాధ్యక్షులు, టీజీఎంఎఫ్ సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన హయాంలో పేద ప్రజల సంక్షేమానికి ఎంతో పాటుపడ్డారని టీపీసీసీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజభరణలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరాగాంధీ. పేదలకు చేస్తున్న మేలును జీర్ణించుకోలేని అప్పటి పెట్టుబడిదారులు, రాజులు కుట్రపూరితంగా వ్యవహరించి ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారని, అందువల్ల తప్పనిపరిస్థితుల్లో ఎమర్జెన్సీ విధించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ పట్ల అపోహాలు ఉన్నప్పటికీ తర్వాత ప్రజలకు అర్థమైందని, రెండేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. కాని 1975లో ఎమర్జెనీని ఇప్పటి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సంవిదాన్ హత్య దివస్ గా గజిటెడ్ తీసుకురావడం సరికాదని, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా గజిట్ ను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఇండియా కూటమి పట్ల దేశవ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న మద్దతును తట్టుకోలేక బీజేపీ ప్రభుత్వం ఎమర్జెన్సీని ముందుకు తెస్తున్నదని ఆరోపించారు. ప్రజల మధ్య వైషమ్యాలు తీసుకొస్తూ స్వార్ధ రాజకీయాలకు పాల్పడుతున్నదని దుయ్యబట్టారు. రాజ్యాంగానికి తూర్పు పొడుస్తున్న మీరు రాజ్యాంగం గురించి మాట్లాడుతుండడం హాస్యాస్పదమని అన్నారు. బీజేపీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, లింగంనాయక్, అజ్మత్ అలీ, ఆవేజ్ అహ్మద్, నాగరాజు, ముజీబ్ పాల్గొన్నారు.

## లొద్ది మల్లయ్య ను దర్శించుకునేందుకు భక్తులకు అనుమతి ఇవ్వాలి.

**- వెంకటేశ్వర శర్మ**





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల పరిధిలో గల నల్లమల్ల అడవి ప్రాంతంలో కొండ కోనల్లో వెలసిన లొద్ది మల్లయ్య క్షేత్రాన్ని దర్శించుకునేందుకు అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని ఆదివారం మీడియా ద్వారా ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ అచ్చంపేట నియోజకవర్గ ప్రజలే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ అభయారణ్యంలో పులులు లేవా అని వారు ప్రశ్నించారు. పులుల సంరక్షణ అంటూ భక్తులను అటవీ ప్రాంతంలోనికి రానివ్వకుండా లొద్ది మల్లయ్య క్షేత్రాన్ని దర్శించుకోకుండా అడ్డుకోవడం సబబు కాదని అన్నారు. సాధ్యమైనంతవరకు భక్తులకు అనుమతి ఇచ్చి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని అటవీశాఖ అధికారుల ది అని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజు లొద్ది మల్లయ్య దర్శించుకుంటే కోరుకున్న కోరికలు తీరుతాయని హిందువుల నమ్మకం, అటవీ హక్కుల చట్టం అంటూ, వన్యప్రాణుల రక్షణ అంటూ, పులుల సంపర్క సమయం అంటూ, శాఖలు చూపి అడ్డుకోవడంతో హిందువుల మనోభావాలు పూర్తిగా దెబ్బతింటాయని, ఈనెల 17న లొద్ది మల్లయ్య క్షేత్రాన్ని భక్తులు దర్శించుకునేందుకు ప్రభుత్వం, అటవీశాఖ అధికారులు, అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

## ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ మార్చాలి... ముదిరాజ్ సంఘం నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండల కేంద్రంలో ఆదివారం స్థానిక గజలమ్మ దేవాలయ ప్రాంగణంలో ముదిరాజులను బీసీ-డీ గ్రూపు నుండి బీసీ-ఏ గ్రూపుకు మార్చాలని మరికల్ పట్టణ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు అందించే బదులు, నగదు బదిలీ చేయాలని, అలాగే ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు కేటాయించాలన్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండలం ముదిరాజ్ సీనియర్ నాయకులు పెంటమీద నర్సింహాలు, బొంత తిమ్మన్న, జంగిడి శ్రీనివాసులు, సూరిటి శేఖర్, జంపుల కొండయ్య, పెంటమీది సత్తన్న, మేస్త్రి కురుమన్న, అడిగోని శేఖర్, సూరిటి శ్రీనివాసులు, పోలేమోని రామకృష్ణ, బొంత చంద్రప్ప, ఉందెకోడు వెంకట్ రాములు, ఏలిగండ్ల సుతారి రాములు, పటేల్ శ్రీనివాసులు, పల్లెగడ్డ రాయుడు, జంగిడి చంద్రశేఖర్, పెంటమీది రవి కిరణ్, జంగిడి మొగులప్ప, పోలేముని రమేష్, జంగిడి యాదయ్య, మహేష్, రఘుమూర్తి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వాకిటి లలిత



**మక్తల్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు నందినితో కలిసి నెత్తిన బోనం ఎత్తుకొని రేణుకా ఎల్లమ్మకు సమర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు ఇతర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి రైతన్నల ఇళ్లలో సిరి సంపదలు, సుఖ సంతోషాలతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## జన్మదినం సందర్భంగా... నిరుపేద మహిళకు...
## సిలిండర్, గ్యాస్ స్టవ్ అందజేసిన మాజీ ఎంపీపీ నర్సింలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఆదివారం తన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామానికి చెందిన రామని చంద్రమ్మ అనే నిరుపేద మహిళకు సిలిండర్, గ్యాస్ స్టవ్ ను మాజీ ఎంపీపీ నర్సింలు అందజేశారు. తన కూతురు పై చదువుల కోసమై జైపూర్ వెళ్లిన మాజీ ఎంపీపీ నర్సింలు తన జన్మదిన వేడుకలు జైపూర్ లోనే జరుపుకోనున్నట్లు తెలిపారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఫోన్ల ద్వారా, వాట్సాప్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు
## అమ్రాబాద్ లో ఘనంగా నిర్వహించారు




**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ టౌన్ అధ్యక్షుడు నిరంజన్ ఎండి ఖైరత్ కిసాన్ సేల్ అధ్యక్షుడు బాలలింగం గౌడ్ తిరుమలయ్య ఎండి అబ్ ఎండి మక్బూల్ నోముల సురేష్ గౌడ్ ముక్రం గోలి మల్లేష్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు

## -ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్.




**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఆదివారం సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్ మాట్లాడుతూ... వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది కావున వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్, సంతోష్ హోంగార్డ్ గోవింద్ రెడ్డి, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మాగనూరు మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి పై ఉందని మక్తల్ మండలం నోడల్ అధికారి జిహెచ్ఎం గెజిటెడ్ అనిల్ గౌడ్ అన్నారు. ఆదివారం మాగనూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో 19 96-1997 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పిన గురువులు భాస్కర్ , అనిల్ గౌడ్, కృష్ణారెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత స్థితికి తీసుకురావడం ఉపాధ్యాయుల ధర్మం అన్నారు. 96 -97 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో పనిచేస్తుండడం చూస్తుంటే చాలా సంతోషం , ఆనందముగా ఉంది అన్నారు. సమాజంలో విద్య కున్న గౌరవం ,ధనముతో గాని ఏ ఇతర దానికి లేదన్నారు. చేప పిల్లలు నీటిలో ఉంటాయి ,పక్షులు ఆకాశములు ఎగురుతాయి, కానీ ఉపాధ్యాయుడు చెప్పిన పాఠాలను విద్యార్థుల యొక్క గుండెల్లో,మనసుల్లో ఎప్పటికీ స్థిర స్థాయిగా ఉంటాయన్నారు, కావున విద్య లేనివాడు వింత పశువు అని పెద్దలు ఆనాడే చెప్పారు అని అన్నారు. మానవుడు అన్ని రంగాల్లో రాణించాలంటే మన భార్యలు మనకు తోడు నీడగా ఉంటూ మనకు అన్ని విధాల అందుబాటులో ఉంటే ఎంతటి కష్టాన్నయినా జయించవచ్చు అన్నారు. మాతృమూర్తులు మీ యొక్క భర్తలకు ఎల్లవేళలా అన్ని విధాల అందుబాటులో ఉంటూ భర్తలకు చేదోడు వాదోడుగా ఉండాలని మాతృమూర్తులను కోరారు. అనంతరం గురువులకు ప్రజా ప్రతినిధులకు, శాలువా పూలమాల మెమొంట్లతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆనంద్ గౌడ్, పెద్దింటి రాజు, వాకిటి శ్రీనివాసులు, కడిచూరు కృష్ణయ్య, చెన్నప్ప, ప్రహ్లాద రెడ్డి,10వ తరగతి పూర్వ విద్యార్థులు నరేందర్ ,శ్రీనివాసులు, వెంకట్ నర్సింహారెడ్డి, గోపాల్, రఘు, కాళ్ళప్ప, హనుమంతు, సుభాష్, పూర్వ విద్యార్థులు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల చెంత వారాంతపు సంత

## - భారీ వర్షానికి ఇబ్బంది పడ్డ ప్రజలు, నష్టపోయిన వ్యాపారస్తులు



**లింగాల, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఆదివారం కురిసిన భారీ వర్షానికి లింగాలలో వారాంతపు సంతలోని కూరగాయలు ఇతరత్రా దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వాతావరణం పొడిగానే ఉన్నప్పటికీ ఆ తర్వాత ఆకాశం మేఘావృతమై ఈదురుగాలు లతో కురిసిన వర్షానికి కూరగాయలు,ఇతరత్రా వస్తువులు పూర్తిగా దెబ్బతిని రైతులు వ్యాపారస్తులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రతి ఆదివారం లింగాలలో నిర్వహించే కూరగాయల సంతలో పలు సమస్యలు నెలకొని ప్రజలు, వ్యాపారస్తులు, రైతులు ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని పలువులు వాపోయారు. ముఖ్యంగా మహిళల పరిస్థితి దయానియంగా ఉంటుందని అన్నారు. తై బజార్ ద్వారా లింగాల మేజర్ గ్రామ పంచాయతీకి భారీగా ఆదాయం లభిస్తున్నది. సంతులు అమ్మకాలు సాగించే వారి నుండి ప్రతి వారం తైబజార్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. వ్యాపారులు ప్రధాన రహదారికి ఇరువైపులా కూర్చొని కూరగాయలు ,ఇతర వస్తువులను విక్రయిస్తుండ డంతో భారీ వాహనాలు రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. రోడ్లమీద వ్యాపారాలు సాగిస్తుండడంతో వర్షం కురిసినప్పుడు తాము విక్రయించడానికి తెచ్చుకున్న కూరగాయలు, ఇతరత్రా వస్తువులు భద్రత కరువై నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి వారంతపు సంతలో సౌకర్యాలు కల్పించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్నా ఫారెస్ట్ అధికారులు






**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** ప్రతియేటా జులై నెలలో వచ్చే తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా నల్లమలలో వెలసిన లొద్ది మల్లయ్య స్వామిని వేలాదిమంది భక్తులు దర్శనం చేసుకొంటారు. కానీ ఈ కరోనా సమయం నుండి లొద్ది క్షేత్ర దర్శనం అటవీశాఖ అధికారులు నిలిపివేయడం బాధాకర%గా%. ఎన్నో దశాబ్దాలుగా జరుగుతున్న ఈ లొద్ది జాతరను అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం అంటే హిందువుల మనోభావాలను కించపరిచినట్లే. ఈ దేశంలో అనేక ప్రసిద్ధి చెందిన దేవాలయాలు అన్నీ అటవీప్రాంతంలోనే ఉన్నాయి కానీ ఎక్కడా లేనివిధంగా ఇక్కడా లేనిపోని కారణాలు చెబుతూ లొద్ది సందర్శనాన్ని అడ్డుకోవడం దుర్మార్గ0. ఏడాదికి కేవలం ఒకే సారి అదికూడా ఒక్కరోజు మాత్రమే జరిగే ఈ జాతరకు అనుమతినిచ్చి హిందువుల మనోభావాలను గౌరవించాలని కోరుతూ ఇందుకు స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకుని అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ, ఈ విషయమై అటవీశాఖ అధికారులతో మాట్లాడటానికి రేపు ఉదయం 10గంటలకు హిందూ సంఘాల ప్రతినిధులు అందరూ విధిగా అచ్చంపేట అటవీశాఖ కార్యాలయమునకు రావాలి. ప్రతి దేవాలయ ప్రతినిధులు , వివిధ హిందూ సంఘ ప్రతినిధులు అందరూ రావాలి. అని పిలుపునిచ్చారు.

# బోనాలకు ముస్తాబవుతున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్

● ఆగస్టు 4న అంగరంగ వైభవంగా బోనాల జాతర



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 14)ః తెలంగాణలో అమ్మవారిని పూజించే ఉత్సవం బోనాల పండుగ. సంస్కృతీ సంప్రదాయాలు కలబోసిన గ్రామదేవతల పండుగ,రాష్ట్ర పండుగ బోనాల జాతరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ముస్తాబవుతోంది. ఆగస్టు 4న ఆదివారం బోనాల వేడుకలు జరుపుకొనుటకు మేడిపల్లి లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కమిషనర్ త్రిశేశ్వర్ రావు, కార్పొరేటర్లు, కొ–ఆప్షన్ సభ్యులు, పట్టణ పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానించారు.

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...**

ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా బోనాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ భారీ ఏర్పాట్లు చేయనుందని,నగర పరిధిలోని అన్ని అమ్మవారి దేవాలయాలకు రంగులు వేయడం, విద్యుద్దీపాలంకరణ, పరిశుభ్రత,మంచి నీరు, తొట్టేల ఊరేగింపు, పార్కింగ్, బందోబస్త్ తో పాటు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేవిధంగా అధికారులకు దిశా నిర్దేశం చేసారు.మతసామరస్యానికి..తెలంగాణ జన జీవన సాంస్కృతిక వైభవానికి ప్రతీకలైన బోనాల పండుగను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరూ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కోరారు.బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ద్వారా పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మద్ది యుగేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొ–ఆప్షన్ సభ్యులు బోడిగే రాందాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బీజేపీ అధ్యక్షులు నెమిలికొండ అనిల్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్,జావీద్ ఖాన్, బోడిగే కృష్ణ గౌడ్, యాసారం మహేష్,పాశం బుచ్చి యాదవ్, కర్రే బలరాం,పంగ మహేందర్, పంగ ప్రణయ్, శ్రీనివాస్, కిరణ్, ఆలయ బోర్డు సభ్యులు ఎర్ర ఐలేష్ యాదవ్, జంగచారి,నాగరాజు, పవన్ గౌడ్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షకార్యదర్శులు, వివిధ దేవాలయాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

● ఏఎస్ఐ సూర్యనారాయణ చారి




అవగాహన కల్పిస్తున్న ఎఎస్ఐ సూర్యనారాయణ చారి

దోమ, మేజర్‌న్యూస్ (జులై 14)ః ఆటో స్టాండ్ ఆవరణలో సైబర్ నేరాలపై, కొత్త చట్టాలపై అవగాహన కల్పించిన దోమ పోలీసులుసైబర్ నేరాలతో పాటు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమ ఏఎస్ఐ సూర్యనారాయణ చారి ప్రజలకు సూచించారు. దోమ ఆటో స్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు సైబర్ నేరాలపై, డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్, కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని ఆన్ లైన్ ద్వారా ఎంతోమంది మోసపోతున్నారని, ఆన్ లైన్ ద్వారా ఎవరైనా మీకు ఫోన్ చేసి మీ ఫోన్ నెంబర్ కు డబ్బులు గెలుపొందడం జరిగిందని ఓటిపి చెప్పండి అంటే చెప్పొద్దని సూచించారు. మీ నెంబర్ కు వచ్చిన ఓటీపీ చెప్పడం ద్వారా మీకు సంబంధించిన బ్యాంకు వివరాలు వ్యక్తిగత వివరాలు వారికి వెళ్తాయని దీంతో మీ అకౌంట్లోని డబ్బులు పోతాయని విషయాన్ని గ్రహించాలన్నారు. అదేవిధంగా చైన్ స్నాచింగ్ దొంగల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో మీ వద్దకు వచ్చి మాట్లాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత విద్యార్థులు ఆన్ లైన్ గేమ్ లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలకు అందరు పాటించాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కారు ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ ను తప్పకుండా ధరించాలి అన్నారు. అతివేగం కన్నా ప్రాణం ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. ఎక్కడైనా దొంగతనాలు జరిగిన అపరిచిత వ్యక్తులు సంచరించిన వెంటనే 100 సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది, ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రోడ్డును తొలగించడంలో రెవెన్యూ అధికారులు విఫలం

● స్వయంగా పెద్దేముల్ మండల తహసీల్దార్ వెళ్లి రోడ్డును తొలగించలేని వైనం ●అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు



రోడ్డును తొలగించకుండా వదిలేసిన రెవిన్యూ అధికారులు

పెద్దేముల్, మేజర్ న్యూస్ (జులై 14)ః పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమికి ఆనుకొని జనగాం గ్రామానికి చెందిన కాస అంజిలమ్మ పట్టా పొలం ఉంది. కాగా ఈ మధ్యనే కాస అంజిలమ్మ తన పొలాన్ని ఒ రియల్ వ్యాపారులకు అమ్మకం జరిపింది. ఆమె పొలానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో చాలా తక్కువ ధరకే వారికి అమ్ముకుంది. ఆమె నుండి భూమిని కొనుగోలు చేసిన రియల్ వ్యాపారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిపై కన్ను పడింది. ఎలాగైన ప్రభుత్వ భూమిలోనుండి రోడ్డును నిర్మించాలని అనుకున్న ఆ వ్యాపారి అనేక పైరవీలు చేసి దర్జాగా ప్రభుత్వ భూమిలో నుండే రోడ్డు నిర్మించారు. అయితే ఆ ప్రభుత్వ భూమి జనగాం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పేరిట లావుని పట్టా కలిగి ఉంది. ఆ వ్యక్తి తో లోపాయి కారి ఒప్పందం (కొంత డబ్బును ఆశచూపి ) చేసుకొని, పట్టపగలే జేసీబీ ల సహాయం తో ప్రభుత్వ భూమిలోని మట్టిని తవ్వి ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డును వేశారు. ఈ విషయమై సూర్య దిన పత్రికలో పలుమార్లు (అక్రమంగా ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణం) అనే కథనం ప్రచురితం అయ్యింది. ఆ కథనానికి స్పందించిన పెద్దేముల్ రెవిన్యూ అధికారులు రోడ్డుకు అడ్డంగా సిమెంట్ స్తంబాలు పాతారు. తెల్లవారే సరికి ఆ సిమెంట్ స్థంబాలు మాయం అయ్యాయి. రెవెన్యూ అధికారులు ఆ స్తంబాలను పాతిన రోజు రాత్రే రియల్ వ్యాపారులు వాటిని తొలగించారు. మళ్ళీ రెండు రోజుల్లో రెవిన్యూ అధికారులు సిమెంట్ స్థంబాలు పాతించి 'ఈ భూమి ప్రభుత్వ భూమి స్తంబాలను తొలగించరాదు' ఒకవేళ తొలగిస్తే కఠినంగా చెర్యలు తీసుకొనబడు తాయీ అని హెచ్చరికబోర్డు కూడా



రోడ్డును తొలగించకుండా వాదిస్తున్న వ్యక్తి

ప్రచురితం చేశారు. అధికారులు ఇంత కట్టుదిట్ట మైన చర్యలు తీసుకున్నా కూడా ఆ రియల్ వ్యాపారులు మాత్రం అధికారుల ఆదేశాలు బేఖాతారు చేసి మళ్ళీ స్తంబాలను తొలగించారు. ఇదే విషయమై మళ్ళీ సూర్య దిన పత్రికలో కథనం రాగానే మళ్ళీ రెవిన్యూ అధికారులు జేసీబీ తీసుకొని అక్కడికి వెళ్లారు. ఆ పొలంలో లావుని పట్టా కలిగిన వ్యక్తి రెవిన్యూ అధికారులు వెళ్లిన ప్రతీసారి అడ్డుపడి, నా సౌకర్యం కొరకే రోడ్డును వేసుకు న్నానంటూ తొలగించడానికి వీలు లేదు అని వాదించాడు. ఇదంతా ఆ రియల్ వ్యాపారులు ఆ వ్యక్తి తో ఆడిస్తున్న నాటకం. అది తెలిసి కూడా పెద్దేముల్ తహసీల్దార్ కిషన్ రోడ్డును తొలగించకుండా, పొంతనలేని సమాధానాలు చెప్పడం గమనార్హం. ఆ లావుని పట్టా కలిగిన వ్యక్తే తన సౌకర్యం కోసం రోడ్డును వేసుకున్నాడని అందుకే రోడ్డును తొలగించకుండా వదిలేశామని



చెప్పడం పై పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఏదో ఒక వ్యక్తి అడిగితే ప్రభుత్వ భూమిని దానం చేసే అధికారం తహశీ ల్దార్‌కు ఉంటుందా అంటూ పలువురు ప్రశ్నిసు న్నారు. ఎంత భూమిలో అయితే రోడ్డును వేశారో అంత భూమిని సర్వే చేసి (పిఓటి) కింద రాయాలి పెద్దేముల్ మండల రెవిన్యూ అధికారులు అది కూడా చేయలేదు. ఇప్పటికైనా రెవిన్యూ ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా ప్రభుత్వ భూమిలో రియల్ వ్యాపారులు వేసిన రోడ్డును తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 14)ః దోమ మండలపరిధిలో ని బొంపల్లి గ్రామానికి చెందిన అప్పగాళ్ల ప్రవీణ్ పెద్ద కూతురు సంకీర్తన కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడడం చూసి వెంటనే సమస్యను తెలుసుకున్న గ్రామా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతిరెడ్డి 7000,బోయిని చంద్ర శేఖర్ 5000 రూ మరియు పార్టీ కార్యకర్తలు తలా తనవంతు సహాయంగా మేము ఉన్నామంటూ కుటుంబానికి, పాపా వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలను అ ందజేశారు. గ్రామంలో పేద కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని,ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా కాంగ్రెస్ పార్టీ పెద్దలు నర్సింహారెడ్డి, గుడిసె బాబు, రాము, బలరాజ్, ఖలీమ్, భాస్కర్, బషీట్, హైమద్,ఇంతయాజ్, హన్మయా,మహేష్, కృష్ణయ్య, రమేశ్, కార్యకర్తలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో మార్పు

● గ్రామీణ ప్రాంత యువతీ యువకులు చదువుపై దృష్టి సారించాలి ● యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు ● కుల్కచర్ల ఎస్సై అన్వేష్ కుమార్ రెడ్డి



పోలీస్ కళాజాత బృందం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై అన్వేష్ కుమార్ రెడ్డి

కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూలై14)ః అక్షరాస్యత తోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని గ్రామీణ ప్రాంతంలోని ప్రజలందరూ కూడా చట్టాల పైఅవగాహన కలిగి ఉండాలని ఎస్సై అన్వేష్ కుమార్ రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని కుసుమసముద్రం గ్రామంలో సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు,100డయల్, బాల్య వివాహాలు, గంజాయి జోడింపు మొదలైన వాటిపై పోలీసు కళాజాత బృందం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించరాదని ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యావంతులుగా ఎదగాలని ఆయన యువతకు సూచించారు. గ్రామీణ ప్రాంతంలోని యువతీ యువకులు చదువుపై దృష్టిని సారించాలని చదువుతో సమాజంలో జరిగే మూఢనమ్మకాలపై అవగాహన పెరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌ని సన్మానించిన మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 14)ః తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ని ఆర్ గురునాథ్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ ప్రమోద్ రావు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి ఏ మల్లేశం బాగువంత్ మాజీ సర్పంచ్ గోపాల్ నరేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుమ్మలపల్లి రవినాయుడు

**ఐజ మేజర్ న్యూస్ :** ఆదివారం హైదరాబాదులోని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జన్మదిన సందర్భంగా జాతీయ కాంగ్రెస్ కె కె సి రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు ఎంపీ మల్లు రవి నివాసంలో ఆయనకు పూలే బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఎం పి గా ఉన్న సమయంలోనే నాగర్.కర్నూల్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మహేష్ నాయుడు,అమరవాయి లక్ష్మన్న మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ వాయిదా వేయండి

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరువల్ల నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సర్కారు ఉద్యోగాల భర్తీ హర్షనీయమైన నిరుద్యోగుల డిమాండ్లు మరియు విజ్ఞప్తులు పరిగణలోకి తీసుకొని సానుకూలంగా స్పందించి డీఎస్సీని వాయిదా వేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల భర్తీ విషయంలో తీసుకుంటున్న విషయంలో స్వాగతిస్తూ ప్రిపరేషన్ విషయంలో సమయం లేనందున, పరీక్షలకు పరీక్షలకు మధ్య ఎక్కువ సమయం లేనందున, టీచర్ ఉద్యోగులకు సంబంధించి సిలబస్ బాగా పెరిగినందున వాయిదా వేయాలని ఆయన కోరారు. పదేళ్లపాటు ఉద్యోగాల కోసం వేచి ఉండటంతో నిరుద్యోగ యువతలో ఆత్రుత ఆందోళన పెరిగాయి, వరుస పరీక్షల నిర్వహణ షెడ్యూలు ఇప్పటికే ప్రకటించిన పోటీ పరీక్షలపై నిర్ణయించుకోలేని స్థితిలో నిరుద్యోగులు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వ పరంగా స్పందించడం లేదా ఉద్యమాలు చేపడుతున్న సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యను పరిష్కరించి ముందుకు వెళ్లాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

## ఎస్.ఐ ని సన్మానించిన జాతీయ మలలా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గ్యాంగు హన్మంతు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన ఎస్సై రాజును నారాయణపేట జిల్లా జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గ్యాంగ్ హనుమంతు తోపాటు జిల్లా కార్యదర్శి ఎంబి హనుమంతు లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మలలా ఐక్య వేదిక జాతీయ నాయకులు గ్యాంగు హన్మంతు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని అంతేకాకుండా ప్రజల సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించాలనీ వారు అన్నారు.

## మురుగుతో నిండిన భారం బావి

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో శివాలయం ఉన్న భారం బావి ఎంతో చరిత్ర గలది నేడు దుర్గాంధబంధంగా మారిపోయింది ఒకప్పుడు తాగే నీరు ఇప్పుడు చెత్త చెదరం చేరి అద్వానంగా మారిపోయింది. అధికారులు చొరవ చూపు బావిలోని చెత్త చెదారం చేరి చుట్టూ కంప చెట్లు తొలగించి చుట్టూ కంచె ఏర్పాటు చేసి లోపల పూల చెట్లు పెట్టి సుందరంగా ప్రయటాక స్థలంగా మర్చాలని స్థానికులు కోరుతున్నారు.



# సూర్య నమస్కారాలతో శారీరక,మానసిక ఆరోగ్య ప్రాప్తిసిద్ధి

- జ్ఞానఐశ్వర్య సిద్ధికి సరస్వతి హెూమాలు
- 207మంది దంపతులతో సరస్వతి హెూమాలు
- 22మంది దంపతులతో పుత్రకామేష్టిటియాగం
- బాలికలకు బాల త్రిపురాంతక దేవి బాలపూజలు
- శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపా నంద స్వామీజీ



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** కొన్ని జన్మల సంచితపాపం వల్ల,ఇతర కారణాల వల్ల అనుభవించే మానసిక, శారీరక వ్యాధులను హరించేటటువంటి సూర్య, అరుణ హెూమాలు,జ్ఞాన సముపార్జన కై సరస్వతి హవనాలను భక్తులచే సామూహిక హెూమం లో భాగంగా జిల్లా కేంద్రంలో నిఓంనగర్ కాలనిలో ఆదివారం నాడు 207 మంది దంపతులతో నిర్వహించారుఎంతో ఘనంగా మహెూత్కృష్టమైనటువంటి సూర్యాయంత్రాన్ని అందంగా మంటపం లో అలంకరించి అవహనాది క్రతువులను నిర్వహించి సూర్యనమస్కారాలు కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు ఎంతో శ్రద్ధగా సూర్యా నమస్కారాలు చేసి తరించారు.నమస్కార ప్రియా భాస్కరః., నమస్కారం వల్ల సూర్యుడు ప్రీతి చెందుతాడుఅని జన్మజన్మల పాపంవల్ల వేదిస్తున్నటువంటి కుష్టు, పండు,బగంధర,ఇత్యాది రోగాలు మనందరికి రాకుండా ఉండాలంటే, మానసిక బలం పెరగాలంటే సూర్యనమస్కారాలు అత్యంత సులువైన మార్గం అని శ్రీశ్రీశ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారు తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో ఈనెల 7నుండి 21 వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం అయుత చండీ,అతి రుద్రం,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 83వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవంలో భాగంగా నిరంతరం జరుగుతున్నటువంటి యాగశాల కార్యక్రమాలను బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.8వరోజు ఆదివారం నాడు ఉదయం గోపూజ,యాగశాల ప్రదక్షిణ మొదలు అత్యంత వైభవంగా వేద హెూమాలు, చండీహెూమాలు, రుద్రహెూమాలు, రామాయణం,భాగవత సుందరకాండ చతుర్వేద హెూమాలు సామవేద యజుర్వేద,ఆధర్వణ,వేద ఋగ్వేద,ఋత్వికులు వేద మూర్తులైన బ్రాహ్మణులతో వేద మంత్రోచరణాల మధ్య వైభవంగా నిర్వహించారని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ అన్నారు.అదేవిధంగా నిత్యము జరిగేటటువంటి సామూహిక హెూమాలలో భాగంగా సంతాన ప్రాప్తికి పుత్ర కామేష్టి హెూమాలు 22 మంది దంపతులతో నిర్వహించారు.సాయంత్రం ఎంతో వైభవంగా చిన్న పిల్లలను అమ్మవారి రూపంగా భావనచేసి బాలపూజలు నిర్వహించారు,బలారిష్ట దోషాలు తొలగాలని సంతానంలేని వారికి శీఘ్రంగా సత్సంతానం కలగాలిఅనే సంకల్పం తో పుత్రకామేష్టి యాగం ఈ క్రతువును ఆచరించారు. అనంతరం పరమేశ్వరుడికి ప్రీతిగా రుద్రాక్రమార్చన తో బిల్వదళాలతో విశేష అర్చనని నిర్వహించారు. శివపురాణంలో చెప్పినటువంటి సహస్ర జ్యోతిర్లింగార్చన కార్యక్రమాన్ని వైదికంగా నిర్వహించారు.పూజ అనంతరం బ్రాహ్మణులు భక్తులందరికీ వేద ఆశీర్వచనాలు,ప్రసాదాలు అందజేశారు.ఈప్రాంత భక్తులు హెూమయాగల నిర్వహణకు ద్రవ్య రూపేనా,వస్తూ రూపేనా,ధన రూపేనా,సేవ రూపేనా సహకరించాలన్నారు.అతి రుద్ర, ఆయుత చండి, అన్నప్రసాదనికి,ఇతర హెూమాలకు సహకరించిన దాతలకు,సేవాకర్తలకు యువత,పురుష,మహిళ భక్తులందరికీ స్వామివారి ఆశీర్వాద అనుగ్రహ భాషణం చేశారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈరోజు 9వేల మంది పైగా అన్న ప్రసాదం స్వీకరించారు. ఈనెల 15న సోమావారం నాడు అమృత పాశుపత మృత్యుంజయ సహిత రుద్ర హెూమాలని సామూహిక హెూమాలలో భాగంగా భక్తులచే చేయించడం జరుగుతుంది.సాయంత్రం ఎంతో వైభవముగా10వేల లింగలకుఅర్చన,పంచామృత అభిషేకం,203 లీటర్ల ఆవుపాలతో భక్తులచే సామూహిక అభిషేకాలు, లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు స్వామీజీ వారుతెలిపారు.హెూమ పూజలలో భక్తులు ఇతోటికంగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలలో భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన అన్నారు.



## నరకయాతనలో వల్లంపల్లి రోడ్..అంత బురద మాయం..

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి దగ్గర లో అతి సమీపంలో ఉన్న వల్లంపల్లి గ్రామం రోడ్ వర్షం కాలం లో కొద్ది పాటి చినుకులకే బురదమయంగా మారిపోతుంది. వర్షం పడితే ఒక నరకం, పడకపోతే మరో నరకంగా తాయారయ్యింది. రోడ్ పరిస్థితి. వర్షం పడితే రోడ్డంతా బురద మయం.. వర్షం ఆగిపోతే దమ్మూ ధూళీ తో ప్రయాణం నరకంగా మారుతోంది. కొద్దిపాటి వర్షాలకు గుంతలమయంగా మారిన రోడ్ పై ప్రయాణం నరకంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. రహదారిపై ప్రయాణించే వారు అటు పక్క కాలనివాసుల పిల్లలు స్కూల్ కి వెళ్ళలాన్న, రాత్రి వేళల్లో ప్రయనిచాలన్న తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు బురదమయంగా మారుతోందని గతంలో బురదగుంతల్లో ద్విచక్ర వాహనంపై వెళుత్తున్న వారు జారిపడిన ఘటనలు చాలానే ఉన్నాయి అని అంటారు. వర్షాలు వెలిసిన తర్వాత దుమ్ము లేస్తుండడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు, పాలకులకు ఎన్ని సార్లు చెప్పి మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం అంటున్నారు. అది ప్రకటనలకే పరిమితం అయింది అని అంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బీటి రోడ్ వేయించాలని ప్రయాణికులు, గ్రామవాసులు, కాలనీవాసులు కోరుతున్నారు.



## ప్రజల దాహం తీరుస్తున్న... మేఘారెడ్డి.!

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కంబలాపురం గ్రామంలో... గత కొద్ది కాలంనుంచి ప్రజలు తాగునీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇట్టి విషయాన్ని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో... కంబాలాపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మల్లేష్ మరియు మాజీ సర్పంచ్ వెంకటయ్య అధ్యక్షతన... కంబాలాపురం గ్రామం నుండి నాయకులు మరియు యువకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దగ్గరకు వెళ్లి వారి సమస్యను విన్నవించగా... తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఈరోజు ఉదయము కంబాలాపురం గ్రామంకు బోరు బండిని పంపియడంలి జరిగింది. అట్టి బోర్ బండి గ్రామస్తుల కోరిక మేరకు ఈరోజు బోరు వేయడం విజయవంతం కావడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్త పరచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కంబలాపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మల్లేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ గ్రామ యువకులు రాజ్ కుమార్, బోయ కృష్ణయ్య, కొండయ్య, రాముడు, కూతల లక్ష్మయ్య, వెంకటేష్, మౌలాలి, రాజు కృష్ణయ్య, శ్యాము, కాశీ, హబీబ్, ఆనందు, జగపతి, వడ్డే వెంకటేష్, రాజు, పాల్గొన్నారు.





విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757